RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 7(3) Monthly July 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## శ్రీ నేదునూరి గంగాధరం గారు

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | నవకవులకు నాంది - మణిపూసలు | - అడ్డగూడి ఉమాదేవి | 6 |
| 2. | ఆంధ్రదేశము, ఆంధ్రత్వము - భావనలు : ఒక పరిశీలన | - డా॥. డి. సహదేవుడు &<br>- డా॥. యం. హరిప్రసాద్ | 9 |
| 3. | వెంగమాంబ వైధవ్య జీవితం - సామాజికాంశాలు | - డా॥. జి. పార్వతి | 13 |
| 4. | అనంత జీవనం నవల : పేదరికం, పర్యావరణం, హక్కులు | - డా॥. వెంకట రామయ్య గంపా | 15 |
| 5. | జాతరలో నా అనుభవాలు | - గునుగుంట్ల శైలజ | 19 |
| 6. | కన్నడ కథల్లో యదార్థ జీవిత యదార్థ దృశ్యాలు | - డా॥. మల్లేశప్ప సిద్రాంపూర్ &<br>- డా॥. శ్రీనివాసరావు కాసర్ల | 23 |
| 7. | కళింగాంధ్ర గేయకథ 'పందిరి పాట' | - కూన వెంకటరామకృష్ణ | 30 |
| 8. | డా॥. శాంతినారాయణ నాలుగు అస్థిత్వాలు నవలికల్లో సామాజిక దృక్పథం | - ఎం. అనంతలక్ష్మి | 33 |
| 9. | మహాభారతం - విదురుని పాత్ర పరిశీలన | - డా॥. ఎం.లక్ష్మయ్య | 38 |
| 10. | ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారి భక్తి తత్త్వం | - నలసాని రాం ప్రసాద్ | 42 |
| 11. | 'కన్నీరు ఉప్పగా ఉంటుంది' కథా పరిశీలన | - నరకబోయిన రాము | 50 |
| 12. | తెలంగాణ సాహితీ స్మరణీయులు-తొలి తెలుగు కథా రచయిత్రి అచ్చమాంబ | - రమావత్ రజిత | 55 |
| 13. | 'విష్ణుశర్మ ఇంగ్లీషు చదువు' హాస్యం / వ్యంగ్యం | - దేవులపల్లి సాయికృష్ణ | 58 |
| 14. | గంటేడ గౌరునాయుడు కథలు - స్త్రీల హక్కులు | - బలరామమహంతి శశికళ | 62 |
| 15. | దక్షిణ కాశీగా, ఏకాంబరేశ్వరము : తెలంగాణ రాష్ట్ర ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు | - డా॥. పి. శివకుమార్ సింగ్ | 67 |
| 16. | పాకాల యశోదారెడ్డి కథలు సామాజికాంశాలు | - సుధామల్ల స్రవంతి | 70 |
| 17. | దక్షిణాంధ్ర యుగంలో వైదిక కర్మాచరణం | - వై. శివకుమార్ | 74 |
| 18. | పాత్ర సృజన పద్ధతి | - ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లు | 77 |
| 19. | Afflictions of Contemporary Society ... | - Aadhyashree R &<br>- Dr. Shibani Chakraverty Aich | 85 |
| 20. | Geography Education in School Curriculum : Need to ... | - Dr. NrapendraVir Singh &<br>- Deepak Kumar | 92 |
| 21. | Custodians of Biosystem as Reflected in .... | - Dr. N. S. Vijayalakshmi &<br>- R. S. Vetriselvi | 100 |
| 22. | Totems of the Tribes of Chota Nagpur ... | - Dr. Anup Kumar Kujur | 110 |

# మహాభారతం - విదురుని పాత్ర పరిశీలన

- డా॥. ఎం.లక్ష్మయ్య, తెలుగు ఉపన్యాసకులు, సిఎస్ఎస్ఆర్ & ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం, కడప జిల్లా.

సత్యవతి, శంతనుల పుత్రులు చిత్రంగదుడు, విచిత్ర వీర్యుడు. చిత్రంగదుడు చిత్రంగదుడనే గంధర్వునితో యుద్ధంలో పాల్గొని అతనిచేతిలో మరణిస్తాడు. హెూత్ర వాహనుడను కాశిరాజు తన కూతుళ్ళకు స్వయం వరం ఏర్పాటు చేస్తాడు. భీష్ముడు కాశీరాజును ఓడించి అతని కూతుళ్ళైన అంబ, అంబిక, అంబాలికలను ఎత్తుకెళ్తాడు. కాని అంబ తన మనసులో సాల్వుడనే రాజున్నాడని చెబుతుంది. అప్పుడు భీష్ముడు ఆమెను సాల్వుని దగ్గరకు పంపుతాడు. అంబిక, అంబాలికలను విచిత్రవీర్యునికిచ్చి పెళ్లి చేస్తాడు. అనతి కాలంలోనే విచిత్రవీర్యుడు మరణిస్తాడు. కురువంశాభివృద్ధి కోసం సత్యవతి అంబిక, అంబాలికలను ఒప్పించి "దేవర న్యాయం" ప్రకారం వ్యాసుని దగ్గరకు పంపుతుంది. వ్యాసుడు గడ్డం పెంచి, తెల్లని వస్త్రాలను ధరించాడు. మొదట వ్యాసుని దగ్గరకు అంబిక వెళ్తుంది. వ్యాసున్ని చూసి భయంతో కళ్ళు మూసుకుంటుంది. వారికి పుట్టిన బిడ్డ అంధుడు. అతడే ధృతరాష్ట్రుడు. తర్వాత సత్యవతి అంబాలికను వ్యాసుని దగ్గరకు పంపుతుంది. వ్యాసున్ని చూసి ఆమె ఒనుకు తుంది. అప్పుడు పాండుదేహంతో కుమారుడు పుడతాడు. అతడే పాండురాజు. సత్యవతి మరొకసారి అంబికను వెళ్ళమంటుంది. కాని ఆమె వ్యాసుని దగ్గరకు తన దాసిని పంపుతుంది. దాసి అతనితో సుఖంగా కలిసి వస్తుంది. ఆమెకు ధర్మదేవత అవతారమైన విదుదుడు జన్మిస్తాడు. విదురుని గురించి తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

విదురుడు కారణజన్ముడని చెప్పవచ్చు. దానికి ఒక కథను చెబుతారు పెద్దలు. పూర్వం మాండవ్యుడనే మహర్షి ఆశ్రమాన్ని నిర్మించుకుని తపస్సు చేస్తుండేవాడు. ఒక రోజు రాజాస్థానంలో ఇద్దరు దొంగలు కొంత ధనాన్ని దొంగలించి మాండవ్యుని ఆశ్రమంలోకి వస్తారు. వారు దొంగలించిన ధనం ఆశ్రమంలో ఒక చోట భూమిలో పాతిపెడతారు. దొంగలను వెంబడిస్తూ రాజు సైనికులు మాండవ్యుని ఆశ్రమం వరకు వస్తారు. దొంగలు కని పించరు. ఆశ్రమంలో ఉన్న మాండవ్యున్ని అడుగుతారు. కాని మహర్షి తనకు తెలియదని చెబుతాడు. భటులు ఆశ్రమం మొత్తం వెతికి దొంగలను పట్టుకుంటారు. దొంగలు దాచిన ధనాన్ని కూడా తీసుకుంటారు.దొంగలను పంపినది ఈ మహర్షే అని వారు మహర్షిని కూడా రాజు దగ్గరకు తీసుకెళ్తారు. మరుసటి రోజు రాజు దొంగలకు ఉరిశిక్ష వేస్తాడు. మాండవ్యునికి ఊరి చివర శూలాలపై నిలబెడుతారు. కాని మాండవ్యుడు అన్నపానాలను వదిలి యోగబలంతో తపస్సు చేస్తుంటాడు. కొందరు మహర్షులు పక్షుల రూపంలో మాండవ్యుని దగ్గరకు వెళ్ళి ఈ దుస్థితి రావడం ఏమిటని అడుగుతారు. అతడు కర్మ బంధాన్ని ఎవరు తప్పించలేరని చెబుతాడు. వారి మాటలను అటుగా వెలుతున్న రాజు సైనికులు గమనించి ఆ విషయాన్ని రాజుకు చెబుతారు. రాజు పరివారంతో అక్కడికి వచ్చి మహర్షికి సమస్కరించి, తన తప్పును మన్నించమని కోరుతాడు. తర్వాత బంద విముక్తున్ని చేస్తాడు. మాండవ్యుడు తప్పు చేయకుండానే శిక్షను అనుభవించాడు. ఆ శిక్షకు కారకుడు రాజ లేక యమ ధర్మరాజా అని ప్రశ్నించుకుని, యోగ బలంతో యమ ధర్మరాజు దగ్గరకు వెలతాడు. అక్కడ యమధర్మరాజు చేయని తప్పుకు ఎందుకు శిక్షించావని ప్రశ్నిస్తాడు. అప్పుడు యమధర్మరాజు 'నీవు చిన్న వయసులో తూనీగలను పట్టుకుని వాటి తోకలకు ముల్లులను గుచ్చినావు కాబట్టి ఆ పాపం వల్ల ఇప్పుడు నీకిలా జరిగిందని సమాధానం చెబుతాడు. పిల్లలకు ఏది ధర్మం, ఏది అధర్మమో తెలియదు. పన్నెండు సంవత్సరాల వయస్సు వారందరు కూడా చిన్న పిల్లలే. వారు చేసే పనులు తప్పులు కావని తెలియదా అని కోపంతో అలాంటి

శిక్షను విధించిన నీవు శూద్రునిగా పుట్టుదువు గాక అని శాపం పెడుతాడు. ఆ శాపం వల్ల యమధర్మరాజు అంబిక దాసియైన శూద్రకన్యకు జన్మించిన విదురుడే అతడు.

దృతరాష్ట్రుడు, పాండురాజులు విదురునికి వరుసకు సోదరులు. విదురుడు శూద్రకన్యకు పుట్టడం వల్ల రాజయ్యే యోగ్యతను కోల్పోతాడు. అతడు ధర్మశాస్త్రవేత్త, నీతికోవిదుడు, విద్యాసంపన్నుడు, అంతకుమించిన భగవద్భక్తుడు. ఈ గుణాలుండడం వల్ల అతడు అందరిచే విశేషంగా గౌరవాదరణలు పొందుతాడు. అతడు దృత రాష్ట్రునకు మంత్రిగా, సలహాలను ఇచ్చేవాడు. దుర్యోధనుడు పుట్టినప్పుడు కొన్ని అమంగళ సూచకము లైన ఉత్పాతాలు జరుగుతాయి. వాటిని గమనించిన విదురుడు బ్రాహ్మణులను దృతరాష్ట్రుని దగ్గరకు తీసుకెళు తాడు. మహారాజుతో మీ బిడ్డ వంశ నాశన కర్త అవుతాడు. కాబట్టి వాన్ని వదిలెయ్యడం మంచిదని సలహాయిస్తాడు. అంతేకాదు నీ కుమారుడు బతికుంటే కన్నవారు దు:ఖాల పాలవుతారని తెలియజేస్తాడు. కులం కోసం ఒక మనుష్యున్ని, గ్రామం కోసం ఒక కులాన్ని, దేశం కోసం ఒక గ్రామాన్ని, ఆత్మ కోసం ఒక సమస్త భూమండలాన్ని పరిత్యజింపవచ్చునని శాస్త్రం చెబుతుంది. కాని దృతరాష్ట్రుడు విదురుని మాటలను పట్టించుకోడు. దానికి ఫలితంగా దుర్యోధనుని మూలంగా అతడు జీవితమంతా దు:ఖాన్ని పొందుతుంటాడు. అతడు బతికుండగానే వారి వంశ నాశనాన్ని చూడవలసిన కారకుడయ్యాడని చెప్పవచ్చు. మహాత్ములైన గొప్పవారి మాటలను తిరస్క రిస్తే అనుభవంలోకి వచ్చేది దు:ఖమే అని తెలుసు కుంటాడు.

దుర్యోధనుడు పాండవుల పై పగ పెంచుకుని వారిని అవమానపరచాలని భావించేవాడు. పాండవులు ధర్మాత్ములు. విదురుడు దృతరాష్ట్రుని మంత్రియైనా పాండవులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో తన వంతు సహాయం చేస్తుంటాడు. ధర్మపరాయణులైన పాండవులపై ధర్మదేవతకు సానుభూతి కల్గడం సహజమే అని చెప్పవచ్చు. విదురుడు సాక్షాత్తు ధర్మదేవతా స్వరూపుడు కాబట్టి పాండవులపై దుర్యోధనుడు ఎన్ని పన్నాగాలు వేసినా చివరకు పాండవులే గెలుస్తారని అతనికి తెలుసు. పాండవులు దీర్ఘాయుష్కులు కాబట్టి వారిని ఎవరూ సంహరించలేరని కూడా విదురుని తెలుసు. "యతోధర్మస్తతో జయ:" అనే శాస్త్రోక్తియె దీనికి నిదర్శనం. ధర్మం ఏ పక్షాన ఉంటే వారే గెలుస్తారని భావం. 'ధర్మో రక్షితి రక్షిత:' అనే సూక్తికూడా పాండవులకు వర్తిస్తుందని చెప్పవచ్చు. దుర్యోధనుడు చిన్నవయస్సులో ఆట లాడేటప్పుడు భీముని చేత విషం తినిపించి అతనిని గంగానదిలోకి తోసేస్తాడు. భీముడు ఇంటికి రాక పోవడంతో కుంతిదేవి చింతిస్తుంది. దుర్యోధనుడు అతనికి ఏమైనా అపాయం చేశాడేమో అనే అనుమానం ఆమెకు కలుగుతుంది. అప్పుడు విదురుడు ఆమె దగ్గరకు వెళ్లి అమ్మా? విచారించకు, నీవు ఎవరిమీదా అను మానాన్ని బహిర్గతం చేయవద్దు. దుర్యోధనునిపై సందేహాన్ని ప్రకటిస్తే అది మరింత ముప్పుగా మారే ప్రమాదముంది. అతనికి కోపం వస్తే నీకుమారులు మిగతా వారికి కూడా హాని చేస్తాడు. భీముడు మరణించు వాడు కాదు. అతడు కొద్ది సేపటికి ఇంటికి వస్తాడని కుంతిదేవికి చెబుతాడు. అతని మాట ప్రకారం భీముడు ఇంటికి వస్తాడు.

పాండవులు లక్క ఇంటినుండి తప్పించుకోవడానికి సహాయం చేసినది విదురుడే. అతడు నీతి సిద్ధాంత వేత్తయే కాక బహు బాషావేత్త కూడా. పాండవులు వారణావత నగరానికి వెళ్లటప్పుడు ధర్మరాజుకు విదురుడు సైగల ద్వారా అర్థమయ్యేటట్లు చెబుతాడు. జరగబోయే విపత్తునుంచి బయటపడే మార్గాన్ని గురించి తెలియజేస్తాడు. సొరంగం తవ్వేవాన్ని పిలిపించి వాని చేత లక్కయింటిలో నుండి బయటకు వెళ్ళేందుకు సొరంగాన్ని తవ్వించింది కూడా విదురుడే. లక్క ఇల్లు అగ్నికి ఆహుతౌతుంది. అప్పుడు పాండవులు కుంతిని వెంటబెట్టుకుని సొరంగ మార్గం ద్వారా అడవులలో బయటకు వస్తారు. విదురుడు లేకపోతే పాండవులకు

లక్క ఇళ్లే స్మశాన వాటిక అయ్యేదని చెప్పవచ్చు. పాండవులు అడవుల నుండి గంగానది దాటడానికి అక్కడ ఒక నావను, నావికున్ని విదురుడు ఏర్పాటు చేస్తాడు. అప్పుడు వారు గంగానదిని దాటుతారు. దుర్యోధనునికి తెలియకుండా పాండవులను కాపాడుతాడు. పాండవులు తమ తల్లితో లక్కయింటిలో మంటల్లో కాలి బూడిదై పోయింటారని దుర్యోధనాదులు భావిస్తారు. వారికి అక్కడ అస్త్ర, శస్త్ర బలాలు పనిచేయవంటాడు.

విదురుడు పాండవులపై చూపించే ఆదరాభిమానాలు, దృతరాష్ట్రుని సంతానంపై కూడా చూపిస్తాడు. " హితం మనోహరిచ దుర్లభం వచ:" హితము, మనోహరమైన మాట దుర్లభమైనదనే సూక్తిని అనుసరించి విదురుడు చెప్పే మాటలు, సలహాలు, హితములయినా దుర్యోదనునికి మాత్రం కటువుగా అనిపిస్తాయి. ఆ కారణం చేత దుర్యోధనుడు విదురుని సలహాలనెప్పుడూ అసంతృప్తిగానే భావించేవాడు. దృతరాష్ట్రుడు దుర్మార్గుడైన తన కొడుకు దుర్యోధనుడు చెప్పినట్లు చేస్తుంటాడు. కాబట్టి కష్టాల పాలవుతుంటాడు. అతనికి విదురునిపై విశ్వాసం ఉంది. విదురుడు బుద్ధిమంతుడని, దూరదృష్టి కలవాడని, తమకు హితాన్ని చేకూర్చేవాడని నమ్ముతాడు. విదురుని సలహా లేకుండా ఏ పనికూడా చేయలేడు. ప్రధానంగా పాండవులతో వ్యవహరించేటప్పుడు విదురుని అభిప్రాయాన్ని కూడా అడిగి తెలుసుకుంటాడు. అన్ని వింటాడు కాని అచరణలో దుర్యోదనుడు చెప్పిందే చేసి బాధపడుతాడు.

శకుని సలహా ప్రకారం పాండవులను పాచికలాటకు రమ్మని ఓడించి వారిని అరణ్యావాసం చేయాలని భావిస్తారు. తన అభిప్రాయాన్ని కాదంటే ప్రాణాలు తీసుకుంటానని దుర్యోదనుడు తండ్రికి చెబుతాడు. దృతరాష్ట్రుడు విదురునితో ఈ వార్తను తెలియజేస్తాడు. జూదం వల్ల కౌరవులకు, పాండవులకు మధ్య వైరం ఎక్కువౌతుందని విదురుడు చెబుతాడు. దాని వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదంటాడు. దృతరాష్ట్రుడు జూదమాపడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తాడు కాని దుర్యోధనుడికి ఎంత నచ్చజెప్పినా అతడు వినడు. దుర్యోధనుడు పాండవుల అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతాడు. దుర్యోధనుడు ధర్మరాజుతో జూదమాడడానికి దూతగా విదురున్ని పంపుతాడు. ఆ పని చేయడం విదురునికి ఇష్టం లేదు కాని అన్న ఆజ్ఞను కాదనలేక పాండవుల దగ్గరకు వెళుతాడు. జూదం వల్ల అన్ని అనర్థాలే ఎదురవుతాయని పాండవులకు తెలియజేస్తాడు. ధర్మరాజుకు కూడా జూదమాడడం ఇష్టంలేదు కాని పెదనాన్న ఆజ్ఞను మన్నించి దుర్యోదనుని ఆహ్వానాన్ని స్వీకరిస్తాడు. ధర్మరాజు జూదంలో ఓడిపోయి తమ సర్వస్వాన్ని కోల్పోయి అడవులకు వెలుతారు. అప్పుడు దృతరాష్ట్రునికి ఒకవైపు సంతోషం మరొకవైపు బాధ కలుగుతుంది. దృతరాష్ట్రుడు విదురున్ని పిలిపించి పాండవులు మనకు ఎలాంటి హాని తలపెట్టకుండా ఉండాలంటే మనం ఏమి చేయాలంటాడు. అప్పుడు విదురుడు మహారాజా "ధర్మార్థకామ మోక్షాలు" అనే నాలుగు పుషార్థాలలో మొదటి దాని వల్లనే మిగిలిన మూడు ప్రాప్తిస్తాయని చెబుతాడు. రాజ్యానికి మూలం ధర్మం. కాబట్టి మీరు ధర్మనిష్టులై పాండవులను, కౌరవులను రక్షించండని సలహాయిస్తాడు. మీ కుమారులు శకుని అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇచ్చి అతని మాటలను నమ్మి నిండు సభలో ధర్మాన్ని తప్పారు. ధర్మప్రతినిధియైన ధర్మరాజును మాయా జూదంలో ఓడించి వారి సర్వస్వాన్ని పోగొట్టారు. దీని నుండి విముక్తి పొందాలంటే పాపరహితులు కావాలంటే ఒక ఉపాయం చెబుతాను వినమంటాడు. అది మీరు పాండవుల నుంచి పొందిన సొత్తును తిరిగి వారికిచ్చేయండి. ఎవరికి ఎంత మేరకు హక్కు ఉంటుందో వారు ఆ మేరకు తృప్తి పొందడం రాజ ధర్మం. పరుల హక్కును ఎప్పుడూ ఆపేక్షించరాదు. మీకు వచ్చిన కలహం పోవాలంటే తాను చెప్పిన ఉపాయాన్ని పాటించడం మంచిదంటాడు. లేదంటే కురువంశం నశింపక తప్పదు. ప్రజాక్షేమాన్ని కోరి నీ కుమారుడు దుర్యోధనున్ని బంధించి చెరసాలలో వేయండి. తర్వాత ధర్మరాజును సింహాసనం మీద కూర్చో

బెట్టండి. అతడు ధర్మానురక్తుడు కాబట్టి ఏనాడు ధర్మాన్ని విడవని వాడు. దృతరాష్ట్రునికి కోపం వచ్చి పాండవ పక్షపాతి ఇక్కడ నుండి వెళ్ళిపొమ్మని విదురునికి చెబుతాడు. రాజు ఆజ్ఞ ప్రకారం విదురుడు పాండవుల దగ్గరకు వెళుతాడు. విదురుడు పాండవుల దగ్గర ఉన్నాడని దృతరాష్ట్రుడు తెలుసుకుంటాడు. అతడు పాండవుల దగ్గర ఉంటే వారికి మరింత బలం చేకూరు తుందని తెలిసిసైనికులను పంపి విదురున్ని రమ్మని కబురు పంపుతాడు. విదురుడు తిరిగి దృతరాష్ట్రుని దగ్గరకు వస్తాడు.

ఒక రోజు రాత్రి దృతరాష్ట్రునికి నిద్ర పట్టలేదు. విదురున్ని పిలిపించి తనకు శాంతిని కలిగించే ఉపదేశం చెప్పమంటాడు. అప్పుడు విదురుడు అతనికి ధర్మాన్ని, నీతిని గురించి చక్కని ఉపదేశం చేస్తాడు. అదే 'విదుర నీతి'గా ప్రఖ్యాతిగాంచింది విదురనీతితో తృప్తి పొందని దృతరాష్ట్రుడు ఇంకా ఏదో వినాలనుందని చెబుతాడు. అప్పుడు విదురుడు తాను శూద్రుడనని తాత్విక ఉపదేశం చేయకూడదంటాడు. సనత్సుజాతుడు ఆ ఉపదేశం చేస్తాడని చెప్పి, సనత్సుజాతునితో తాత్విక ఉపదేశం చేయిస్తాడు. ఈ విషయంలో విదురుడు సనాతన ధర్మాన్ని పాటించాడని మనం గ్రహించవచ్చు.

యుద్ధం జరగకూడదని విదురుడు అన్ని విదాలుగా ప్రయత్నిసాడు. చివరకు శ్రీకృష్ణుడు రాయబారిగా వస్తాడు. ఆ రోజు రాత్రి శ్రీకృష్ణుడు విదురుని ఇంట్లోనే భోంచేసి, నిద్రిస్తాడు. శ్రీకృష్ణ రాయభారం విఫలమవుతుంది. యుద్ధం మొదలవుతుంది. కౌరవ, పాండవ సైన్యం కురుక్షేత్రంలో 18 రోజుల పాటు యుద్ధం చేస్తారు. యుద్ధంలో దృతరాష్ట్రుడు కౌరవులందరిని పోగొట్టు కుంటాడు. యుద్ధం ముగిసిన తర్వాత ధర్మరాజు పట్టాభిషిక్తుడౌతాడు దృతరాష్ట్రుడు, గాంధారి, కుంతి తపస్సు కోసం అడవులకు వెళుతారు. వారితోపాటు విదురుడు కూడా అడవులకు వెళ్ళి తపస్సు చేస్తుంటాడు. కొంతకాలం తర్వాత ధర్మరాజు పెదనాన్న, పెద్దమ్మ, అమ్మను చూడటానికి అరణ్యానికి వెలుతాడు. అక్కడ అందరూ ఉంటారు కాని విదురుడు కనిపించడు. విదురుడెక్కడ అని దృతరాష్ట్రున్ని అడుగుతాడు. పక్కనే చెట్టుకింద తపస్సు చేస్తున్నాడని చెబుతాడు. విదురుడు శరీరం కనిపించని విధంగా తపస్సులో నిమగ్నమయ్యాడు . కాబట్టి ధర్మరాజుకు కనిపించలేదు. తర్వాత విదురుడు ధర్మరాజులో ఆత్మను లీనం చేస్తాడు. విదురుడు, ధర్మరాజులిద్దరు కూడా యమధర్మరాజు అంశతో (అనుగ్రహంతో) జన్మించారు. కావున తన వారిలోనే లీనమయ్యాడని చెప్పవచ్చు.

**ముగింపు :**

మహానుబావుడు విదురుడు ధర్మాధర్మాలను తెలిసిన వాడు, శాస్త్రపరిజ్ఞానం తెలిసిన వాడు మాత్రమే కాక నీతిలో కూడా నిధి అని చెప్పవచ్చు. సాక్షాత్తు యమధర్మరాజే విదురుని రూపంలో మానవమాత్రునిగా జన్మించాడు. కాబట్టి ధర్మాన్ని గురించి తెలియజేశాడని ఈ వ్యాసం వల్ల తెలుసుకోవచ్చు.

**ఆధార గ్రంధాలు :**

1. సంపూర్ణ మహాభారతం - మొదలి వెంకట సుబ్రమన్యం
2. కవిత్రయ విరచిత శ్రీమదాంధ్ర మహాభారతం - తిరుమల తిరుపతి దేవస్థానం
3. ఉషశ్రీ భారతం - పురాణపండ సూర్య ప్రకాశదీక్షితులు
4. భారతము - రాజనీతి విశేషాలు - డా॥సంధ్యావందనం గోదావరి బాబు
5. మహాభారతంలోని కొన్ని ఆదర్శ పాత్రలు - శ్రీ జయదయాల్‌జీ గోయన్దకా
6. విదురనీతి -పురాణపండ రామమూర్తి

★★★